

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

గుండ్లపల్లి తులసమ్మ,
విద్యానగర్, చుంచుపల్లి

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వరం నిండిన జీవితం దక్కాలని, పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులుతో జరుపుకోవాలని ఆకాక్షించారు.




# సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 14, జనవరి 2025 8 పేజీలు





- నాలుగు పథకాలకు దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు
- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తంకుమార్, పొంగులేటి, తుమ్మల
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్ : పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. 2లో




# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం

ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి

మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు ఉత్తం, కోమటిరెడ్డి, పొంగులేటి తుమ్మల

10లో

# ఐఏఎస్... ఏ కవి ...!!

రాహుల్ నోట భద్రాద్రి ప్రశస్తి...

కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన..

ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా...



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - అపర విజ్ఞానవంతులే ఐఏఎస్‌లు అవుతారన్నది అక్షర సత్యం. ఈ ఐఏఎస్ ఉన్నత అధికారే కాదు...స్వయంగా కవిగా కూడా మారారు. తెలుగులో ఎంచక్కా కవితలు సంధిస్తూ వీక్షితులను ఆకట్టుకుంటున్నారు. ఆయనే భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఐఏఎస్ ఆఫీసర్ బి. రాహుల్.భద్రాచలం ఐటీడీఏ పిఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు గిరిజన ప్రగతికి పెద్దపీట వేస్తూ, మరోవైపు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ తనదైన శైలిలో ప్రత్యేక మార్క్ చూపిస్తున్నారు ఈ ఐఏఎస్ అధికారి. గిరి బిడ్డల తెలుగు ప్రజ్ఞకు పదును పెడుతుండటంతో పాటు, గిరిజన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియమును అంద చందంగా తీర్చిదిద్దటంలో కీలక భూమిక పోషించారు. అంతేకాదు ఇటీవల భద్రాచలంలో జరిగిన ముక్కోటి ఏరు ఉత్సవాల సమయంలో 'భద్రాద్రి ప్రశస్తి' కవిత రూపంలో వివరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. 3లో







# నిబద్ధకు నిలువుటద్దం "నేటి సూర్య"

అక్రమాల పై నిక్కచ్చిగా వార్తలు ప్రచురించడంలో దిట్ట

ఎమ్మెల్యే కూనంనేని

సూర్య క్యాలెండరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సమాజంలో జరుగుతున్నా అన్యాయాలు, అక్రమాల పై నిక్కచ్చిగా వార్తలు ప్రచురించడంలో "నేటి సూర్య" దిన పత్రిక మారు పేరుగా నిలిచిందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేటి సూర్య" దిన పత్రిక 2025 సంవత్సర క్యాలెండరును ఆవిష్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సూర్య దిన పత్రిక ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎప్పటికప్పుడు వార్తలు ప్రచురిస్తూ సమకాలీన పత్రికలకు ధీటుగా నిలిచిందన్నారు. 3లో




# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

- పండుగలు ప్రజల మధ్య స్నేహాన్ని పెంపొందించాలి
- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రామవరంలో ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. 3లో

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి









మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రోసిడింగ్స్ అందజేయాలని అన్నారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

## అర్హులైన వారందరికీ పథకాలు

ఖమ్మం జిల్లా ఇంచార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని మంత్రి తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాలలో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాల అమలు కావాలని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, ప్రతి ఒక్కరికి 6 కీలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## అధికారుల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హుల ఎంపిక ఉండాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. 20 రోజులు ఉపాధి హామీ పని చేసి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను గుర్తించి ఈ పథకం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనికి సంబంధించిన విధి విధానాలను క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలు అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పు జరుగడానికి వీలు లేదని అన్నారు. 4 కార్యక్రమాలకు సంబందించి గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని చెప్పాలని అన్నారు. ఈ 4 పథకాలకు సంబంధించిన గైడ్ లైన్స్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు. మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ,లి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని , దీనిని పరిష్కరించా లని అన్నారు. గతంలో దళిత



బంధు వంటి పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో కాకుండా రెండో విడతలో జారీ చేయాలని అన్నారు.

## ఫిర్యాదు వ్యవస్థ

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు. ఈ పథకాల అమలు సంబంధించి ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు వ్యవస్థను కూడా జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జనవరి 24 నాటికి రైతు భరోసా లబ్దిదారుల సంబంధించి తుది జాబితా సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తించి గ్రామ సభ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రెండు విడతలలో 6 వేల చొప్పున మొత్తం 12 వేలు సహాయం అందించనున్నట్లు, గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా రూపొందించి, జనవరి 24 నాటికి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వచ్చిన వివరాల ప్రకారం రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే చేసి అర్హులను గుర్తించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని, గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కార్యక్రమం జనవరి 16 నుంచి జనవరి 19 లోపు పూర్తి చేసి జాబితా గ్రామంలో ప్రదర్శించాలని, జనవరి 20 లోపు అభ్యంతరాల స్వీకటించి, తుది జాబితా ప్రచురించాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి ప్రాథమిక క్రమంలో వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

## భద్రాద్రి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులు పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, రియల్ ఎస్టేట్, లే ఔట్ గా మారిన భూములు, మైనింగ్, పరిశ్రమల క్రింద భూములు, వివిధ ప్రాజెక్టుల క్రింద భూ సేకరణ చేసిన భూములను మినహాయించా లని అన్నారు. అనర్హులకు ప్రభుత్వ సహాయం చేరకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. రేషన్ కార్డులు అర్హులకు మాత్రమే జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తులు అవసరం లేదని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రకారం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల వివరాలు మండలాలు, గ్రామాల వారీగా మనకు చేరాయని, వాటిని సర్వే చేస్తూ రేషన్ కార్డు జారీ కోసం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల ఎంపిక పారదర్శకంగా గ్రామసభ ద్వారా చేపట్టాలని అన్నారు.

## లాటరీ పద్ధతులు ఎంపికలు

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి దశలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వాళ్లకు ఇండ్ల కేటాయింపు చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గతంలో సింగరేణి ప్రాంతాల్లో, గిరిజన ఏరియాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గత పద్ధతిలో మంజూరు చేయాలని అన్నారు. 40 ఏళ్ళ క్రితం అందించిన కాలనీలు ప్రస్తుతం కూలిపోయే స్థితిలో ఉన్నాయని, వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఇండ్లు మంజూరుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు భూమి పోజిషన్ సర్టిఫికెట్ అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు, ఇండ్లు అగ్నిప్రమాదానికి కాలిపోయిన వారు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయాలని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో వచ్చిన విమర్శలు ఈసారి రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అశ్వరావు పేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ, .. 4 అద్భుతమైన కార్యక్రమాలకు అమలుకు నేడు సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాల అమలుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పట్టా లేని భూములకు రైతు భరోసా అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందో లేదో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ,లి పట్టాలు లేకుండా సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా, రైతు వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు . గతంలో గిరిజన, ఇతరులకు కూడా ఇండ్లు మంజూరు చేసామని అదేవిధంగా ప్రస్తుతం కూడా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ.. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని, ఎక్కడ ఎటువంటి అవినీతి పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గతంలో అనర్హులకు జారీ చేసిన రేషన్ కార్డులు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# ఐపిఎస్..... ఏ కవి ...!!

మొదటి పేజీ తరువాయి

ఈ కవితలో జిల్లాకు సంబంధించిన అనేక ముఖ్యమైన వాటి గురించి గొప్పగా పేర్కొనడం జరిగింది. జిల్లాకు వాటితో ఉన్న పెనుబంధం గురించి అద్భుత వర్ణన చేయడం జరిగింది.తన తల్లిదండ్రులు స్వయంగా టీచర్లు కావటం, తన సహచరి కూడా బోధనావృత్తిలో ఉండటం, స్వయంగా పిఓ రాహుల్ కు కూడా తెలుగు పై ప్రత్యేక పట్టు ఉండటం గమనార్హం. భద్రాచలం ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్... అన్ని రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తూ... గిరి ప్రగతికి పాటుపడుతున్నారు.

**ఇటీవల ఐటీడీఏ పీవో రచించిన భద్రాద్రి ప్రశస్తి కవిత.....**

నల్ల బంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో (సింగరేణి బొగ్గు గనులు)
మాగాణపు మాణిక్యాల నిధుల కొనలో (సారవంతమైన పొలాలు)
అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగులలో (జింక పిల్లలు)
కిన్నెరసాని ఏటి దీపుల ఆహ్లాద పడవ ప్రయాణాలలో
కనకగిరుల ప్రకృతి రమణీయతలు కాంచు కాలినడకల మార్గాలలో
పర్ణశాల యందు పరిడవిల్లు తున్న పారవశ్యపు పవిత్ర కుటీరలలో
అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగునా అందేటి అంగళ్ళతో (ఇప్పు, కరక్కాయ, అడవి తేనె)
భారజాల లోహ కాగితపు పరిశ్రమల వెలుగు జిలుగులతో (జెన్కో, ఐ టి సి, నవభారత్)
మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో
అత్యంత వినయం ఆభరణంగా, అసమాన ధైర్యమే ఆయుధంగా గల మా ఆదివాసీల అడ్డయైన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదారి ఏటి ఒడ్డున తేపోత్సవ ఏరు పండుగకు స్వాగతం,**

ఓ సీతారామ,
నీ దశదిన దశావతార సాక్షాత్కారాలు, మా భక్తకోటికి వరమాలికలై
నీ చెంత పుణ్య స్నానాలే, నానా పాపాలకు విముక్తి మార్గములై
నీ సన్నిధిలో నిలవడమే, మా జన్మజన్మల పుణ్యఫలములై
నీ యెడల విశ్వాసమే, కష్టాల కడలిలో మాకు దారి చూపే దిక్సూచియై
విధుల వెంట నీ వేగిరమైన నడక, మా ఇంటి ముంగిట మాకో ధన్యమైన వేడుక
త్రయంబక తనూజ ప్రవాహపు పదనిసలే, సహస్రనామ స్తోత్రములుగా
నీ హంస వాహన విహరింపే, మాకు ముల్లోక ప్రదర్శన భాగ్యంగా
నీ ఉత్తర ద్వార దర్శన మహాభాగ్యమే, మాకు దేవదేవతల ఆశీర్వచనంగా ఓ దశరథ పుత్ర కోశలేంద్ర జానకి వల్లభ, పురుషోత్తమ, రఘునందన, రాఘవ, రామచంద్ర ప్రభూ, నీ అంగరంగ వైభవమైన ముక్కోటి అధ్యయనోత్సవ శుభ ఘడియల వేళ, ఈ ఆబాల గోపాలాన్ని అనుగ్రహించవయ్యా !!!

# శివాలయంలో వైభవంగా చండీ హోమం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హోమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో వివిధ రకాల హోమా ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధలను హోమగుండంలో సమర్పించారు. హోమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటి రాంబాబు దంపతులు చండీ హోమంలో పాల్గొని హోమగుండంలో సమిధులను సమర్పించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కల్లోజీ అచ్యుయ్య కుటుంబీకులు ఏర్పాటు చేశారు. భోగి, పౌర్ణమి సోమవారం మూడు ఒకే రోజు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డలో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభం సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బంధం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగు ణంగా నడుచు కోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, బరిగెల సంపూర్ణ, పెయ్యాల రంగారావు, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – వివేకానంద 163 వ జయంతి వేడుకలను కిన్నెరసానిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసి, భారత వాణిని వినిపించిన దార్శనికుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత సరైన లక్ష్యాలు ఏర్పరుచుకుని, వాటికై నిరంతరం శ్రమించాలని తెలిపారు. బలమే జీవనం, బలహీనతే మరణం అని తెలిపిన మహనీయుడని ఆయన మాటలు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో చిరంజీవి, కాళేశ్వరరావు, ఖాసీం, పాషా, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా రంగనాయకుల కళ్యాణం





భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ రంగనాయకుల గోదాదేవి కళ్యాణం కన్నులు పండుగగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము లోని వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఉపమాకలో గోదాదేవి, శ్రీరంగనాథుడి కల్యాణోత్సవాన్ని ఆలయ పురోహితులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, పూజాలు అనంతరం ఆలయ ప్రాంగణంలో గోదాదేవి, రంగనాథస్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకుడు బోడెం వెంకటేశ్వర శర్మ, అర్చకులు పొదిల భాస్కర్ శర్మ, బోడెం రామప్పు, వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ... ఈ గోదాదేవి కళ్యాణం తిలకించడం వల్ల భక్తులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. పెళ్లి కాలేదని బాధపడుతున్న వారు, వివాహంలో ఆటంకాలు ఎదుర్కొంటున్న వాళ్ళు భక్తిశ్రద్ధలతో శ్రీ గోదా రంగనాథుల కల్యాణం చూస్తే అవివాహితులకు కళ్యాణ ప్రాప్తి కలుగుతుందని, అలాగే భార్య భర్తల మధ్య అపార్థాలు ఉంటే తొలగిపోయి అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుందని అన్నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భోగి పండుగను పునస్కరించుకొని చిన్నారులపై భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు.

# నిబద్ధకు నిలువుటద్దం "నేటి సూర్య"



మొదటి పేజీ తరువాయి

ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా తమదైన శైలిలో ప్రజలను చైతన్య వంతంగా చేసే విధంగా వార్తలు ప్రచురిస్తూ నిబద్ధకు నిలువుటద్దంగా నిలిచిందన్నారు.అలాగే రాష్ట్రంలో పాలకులు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు సైతం ప్రభుత్వం పథకాలను తెలియజేయడమే కాకుండా వారిలో చైతన్యం నింపడంలో కూడా సూర్య దిన పత్రిక ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణ మూర్తి, సూర్య బ్యూరో ఎండీ షఫీ, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, టెంజ్యుజిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, పాత్రికేయులు వేముల కొండల్ రావు, ఎర్ర సర్వేష్, తాండ్ర రాజ్ కుమార్, గొర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా తగిలి కాలు తుంటికి గాయాలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు చిన్న పెద్ద తేడా లేకుండా యువకులు పతంగులు ఎగిరిస్తుంటారు. కొందరి సరదా మరికొందరికి గాయాలు చేస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం పతంగులకు వాడుతున్న చైనా మాంజా ప్రధాన కారణంగా చెప్పవచ్చు పతంగులు ఎగురవేసే సమయంలో చైనా మాంజాను అధికారులు నిషేధించారు.అయితే అవేమీ పట్టించుకోని కొందరు చైనా మాంజాను వాడుతూ పతంగులు ఎరుగువేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం పట్టణం పరిధిలో సోమవారం 11వార్డు లో చిట్టి రామవరం తండాలో కొందరు యువకులు గాలిపతంగులు ఎగురవేస్తున్నారు. ఆ సయమంలో వన్నందాస్ గడ్డ నుంచి చిట్టిరామవరం తండాకు ఇద్దరు యువకులు కలిసి బైక్‌పై వెళ్తున్న సమయంలో చైనా మాంజా దారం కాలు తుంటికి తగలడంతో ఒక యువకుడికి తీవ్రంగా గాయాలయ్యాయి.




# కిన్నెరసానిలో ఘనంగా ప్రారంభమైన కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** – కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ లో ఏర్పాటుచేసిన కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ను పాల్వంచ సీఐ వరుస వినయ్ ,పాల్వంచ రూరల్ ఎస్ఐ బి సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత ఆటలకు ప్రాధాన్యమిస్తూ ఉండాలని అలాగే మధ్య పానానికి గంజాయి కి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ ఉదయ్, ఆరిఫ్, విక్రాంత్, సురేష్, రామకృష్ణ, శ్యామ్, గ్రామ పెద్దలు కొంగర అప్పారావు, కాసిం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) :** కుటుంబ సభ్యులతో, పిల్లాపాపలతో మండల ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలనిజిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మండల ప్రజలను కోరారు ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు భోగభాగ్యాలతో కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల నడుమ సిరిసంపదలతో సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.



## కార్మికులు వారానికి 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టి అధినేత సుబ్రమణ్యం సూచించడం సరైంది కాదు

### సుబ్రమణ్యం వ్యాఖ్యలను ఖండించిన జన ప్రసాద్, గోచి కొండ సత్యనారాయణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టి అధినేత సుబ్రమణ్యం అనడం సమంజసం కాదని, ఇది మూర?త్వానికి నిదర్శనమని ఐఎన్ టియుసి సెక్రెటరీ జనక్ ప్రసాద్, లేబర్ యూనియన్ అసంఘటిత కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఇన్చార్జి గోచికొండ సత్యనారాయణ ధ్వజమెత్తారు. ఇటీవల ఎల్ అండ్ టీ చైర్మన్ సుబ్రహ్మణ్యం ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని, ఇంట్లో ఎంతసేపు భార్య ముఖాలను చూస్తూ కూర్చుంటారని చేసిన వాక్యాలను వారు తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన ఎల్ అండ్ టి చైర్మన్ పదవిలో ఉండి సుబ్రమణ్యం ఇలా మాట్లాడడం సరికాదని వారన్నారు. సగటు ఉద్యోగుల కన్నా 534 శాతం ఎక్కువమంది జీతం తీసుకుంటూ ఉద్యోగులకు మాత్రం మామూలు జీతాలు ఇస్తూ వారానికి 90 గంటలు పని చేయాలని సూచించడం సిగ్గుచేటని వారన్నారు. దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకుల దగ్గర కోట్ల రూపాయల రుణాలు తీసుకొని ఎగ్గొట్టడమే కాకుండా అనేక రాయితీలు పొందుతున్నారని వారు విమర్శించారు. అయితే కార్మికులకు విషయం వచ్చేసరికి 90 గంటలు, 70 గంటలు పని చేయాలని ఇంట్లో ఎంతసేపు భార్యల మొహాలు చూస్తూ కూర్చుంటారని ఎగతాళి చేయడం సరికాదని వారన్నారు. ప్రతి ఉద్యోగి వారానికి 48 గంటలు పని చేయాలని చట్టం చెబుతుంటే చట్టానికి విరుద్ధంగా వారానికి ఒకరు 70 గంటలని ఒకరు, 90 గంటలనీ మరొకరు చెప్పడం ఆశస్పదంగా ఉందని అన్నారు. యావత్ సమాజం దీన్ని వ్యతిరేకించాలని, అనేక ఉద్యమాల ఫలితంగా ఎంతో మంది కార్మికుల త్యాగాల ఫలితంగా రోజుకు ఎనిమిది గంటల పని వేళలు, హక్కు సాధించుకున్నామని, ఇప్పుడు కార్పొరేటర్ ఉద్యోగులను మళ్లీ బానిసలుగా పని చేయాలని చేస్తే ఊరుకోబోమని వారు హెచ్చరించారు. ఎల్ అండ్ టి అధినేత సుబ్రమణ్యం కార్మికుల పట్ల చులకనగా మాట్లాడిన, పని గంటలను పెంచిన ఐఎన్ టియూసి యూనియన్ చూస్తూ ఊరుకోదని కార్మికుల పక్షాన పోరాడుతూ సరియైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రజలకు అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వరం నిండిన జీవితం దక్కాలని, పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులు, సమానంతో కలిసి హర్షాతిరేకల జరుపుకుంటూ శాంతిశాన్ని పంచుకోవాలని, రైతు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధి వంటి అంశాల్లో నియోజకవర్గం ముందడుగువేయడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పండుగ వేల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు







### విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ జెడ్పిటిసి పైడి..

**దమ్మపేట సూర్య (మేజర్న్యూస్) –** సంక్రాంతి పండగ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో 20 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ దిశలలో ముగ్గురు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేత ప్రభావతికి సీనియర్ రాజకీయ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు రూ 5,116 లను అందజేసారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో గెలుపొందిన తన్విక కు ఆర్యవైశ్య జిల్లా నాయకులు, గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్ రూ 3,116 లను అందజేశారు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో గెలుపొందిన నవ్య కు మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు రూ 2,116 లను బహుమతిగా అందజేశారు. ఈ దిశలోనే గెలుపొందిన విజేతలను ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్,(డీపి ) అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, వేణుగోపాల స్వామి ఆలయ అధ్యక్షులు పసుమర్తి వీరేశ్వర రావు,మండవల్లి సురేష్,ఆర్యవైశ్య సంఘం పెద్దలు మాడ లక్ష్మీనారాయణ, దారా నాగ రాంబాబు, ఆర్యవైశ్య ఆధ్యాత్మిక మహిళలు దారా రాణి,దారా జ్యోతి, దారా యశోద,పసుమర్తి నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ ప్లే గ్రౌండ్‌ను సాధిస్తా....

### యువత మద్యం, గంజాయి వ్యసనాలకు అలవాటు పడొద్దు : మడత వెంకట్ గౌడ్




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లందు యువత ఆడుకోవడానికి ఫారెస్ట్ గ్రౌండ్ అందుబాటులో లేదని, శక్తి వంచన లేకుండా ప్రయత్నించి ఫారెస్ట్ గ్రౌండ్ లో యువత ఆడుకునేందుకు అనుమతి తీసుకువస్తానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర లక్కీ డీప్ కార్యక్రమంలో మడత మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,సంక్రాంతి లాంటి పండుగల సందర్భంగా యువత మంచి మంచి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా గంజాయి, మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా వ్యాయామం పట్ల యువత శ్రద్ధ వహించాలని, ఆ ప్రయత్నంలోనే మనకు ఉన్నటువంటి ఫారెస్ట్ క్రీడా మైదానాన్ని తిరిగి క్రీడా మైదానంగా మార్చుటకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా వచ్చే దసరా వేడుకలకు మళ్లీ పునర్ వైభవాన్ని తీసుకొస్తానని, ఫారెస్ట్ ప్లే గ్రౌండ్ ను సాధించి దసరా ఉత్సవాలను ఘనంగా జరిగేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గౌడ్ అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు







### నరసాపురం వద్ద ఎదురు ఎదురుగా ఢీకొన్న ఆటోలు

### 20 రోజుల వ్యవధిలో ఒకే చోట ప్రమాదాలు

### ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నర్సాపురం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపం మలుపు వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం సంభవించింది.ఈ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం వైపు నుంచి వస్తున్న ట్రాలీ ఆటో,జూలూరుపాడు నుండి కొత్తగూడెం వైపు వెళుతున్న ప్యాసింజర్ ఆటో పడమట నర్సాపురం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఆశ్రమ పాఠశాల సమీపంలో ఎదురుగా ఢీ కొన్నాయని తెలిపారు.ఈ ప్రమాదంలో ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన వంశీ, మధు, క్రాంతి కొత్తగూడెం కు చెందిన వీరభద్రం, ప్రవీణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్యాసింజర్ ఆటోలో ప్రయాణిస్తున్న వంశీ,క్రాంతి లకు కాళ్లు విరిగాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించారు.ప్రమాద ఘటన సమాచారం అందుకున్న పోలీసులు,స్థానికుల సహాయంతో క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ట్రాలీ ఆటో పల్టీ కొట్టింది,మరో ఆటో పక్కన పొదల్లోకి వెళ్ళింది. గత 20 రోజుల వ్యవధిలో వరుసగా నాలుగవ రోడ్డు ప్రమాదం సంభవించడంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపము వద్ద మలుపు ఉండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆర్ అండ్ బి అధికారులు ప్రమాద సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మండల యువజన అధ్యక్షులు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు మకర సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరూ లబ్ధి పొంది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నానన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కోనేరు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందంగా పండుగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలని ఆకాక్షించారు.



# "గద్వాల రవళి"ప్రధాన వర్ధంతి సందర్భంగా పాటల పోటీలు:

## -ప్రారంభించినభూక్యా వీరభద్రం, -మనువాద భావజాలాన్ని తిప్పి కొట్టాలి

## -ప్రజా సంస్కృతి అభ్యుదయ కళలను కాపాడుకోవాలి.....భూక్యా వీరభద్రం






**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతగాని జైపాల్.. అభ్యుదయ పాటలు పాడిన కళాకారులకు కళాభివందనాలు.సిపిఐ(ఎం) వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్. సంక్రాంతి పండుగ సందర్భంగా గద్వాల రమేష్ తన కుమార్తె గద్వాల రవళి ప్రధాన వర్ధంతి సందర్భంగా వైరా రింగ్ రోడ్ స్టేడియం వద్ద పాటల పోటీలు నిర్వహించారు. ఈ పాటల పోటీలను సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రజా సంస్కృతి అభ్యుదయ కళలను కాపాడుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతగాని జయపాల్ మాట్లాడుతూ నేడు వినమయ సంస్కృతి, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పాటలు రాసి, బిజెపి కుట్రలను అభ్యుదయ కళాకారులు, కవులు తిప్పి కొట్టాలని కోరారు. సిపిఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్ మాట్లాడుతూ రవళి ప్రధాన వర్ధంతి సందర్భంగా చిన్నారులు, పెద్దలు మహిళలు మంచి అభివృద్ధి పాటలు పాడినారని వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సంక్రాంతి పండుగ సందర్భంగా పెనుబల్లి మండలంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. చోడవరం గ్రామంలో భారత ప్రజా తంత్ర యువజన సమైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. చలమాల విటల్ రావు, గాయం తిరుపతిరావు అతిథులుగా హాజరయ్యారు. పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులను అందించారు. విజయలక్ష్మి ఫ్యాన్సీ, పాలగాని ఈశ్వర్, కురువేటి రమేష్ బాబు బహుమతుల దాతదులుగా వ్యవహరించారు. వారిని నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, మిట్టపల్లి నాగమణి, బెజవాడ సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## -బీజేపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బి జెపి సత్తా చాటా లని ఆ పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక అన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు బోళ్ళ బిక్షపతి అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమరానికి గ్రామస్థాయిలో ఉన్న బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షు రాలుగా మహిళకు స్థానం కల్పిస్తూ తనను మండల అధ్యక్షు రాలుగా నియమించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, తనకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్ , ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు, రంగయ్య శాస్త్రి, బీజేవైఎం మండల అధ్యక్షులు కాలసాని పరశు రాం, డివి రామారావు, బోయినపల్లి కృష్ణ, దారెల్లి కిషోర్, డి సురేష్, తాల్లూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 13 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును తడికమల్ల రాధాకృష్ణ కు 25000 రూపాయల చెక్కును పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంటెముక్కుల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొంటె ముక్కుల మాట్లాడుతూ సీఎం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి సహాయం చేయడం అభినందనీయమని లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర నరేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాతుల సుధాకర్, ఎస్ కే ఆరీఫ్, చల్లా పుల్లయ్య, టి. వెంకన్న, కొంగర చలపతిరావు, బాబు సాహెబ్, నాగుల్ మీరా, సిహెచ్. లింగయ్య, తగరం ముప్పలి, భాస్కర్ అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు.

# కృష్ణ మాదిగ సదస్సును జయప్రదం చేయండి

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్ మాదిగ



**ఏన్కూరుసూర్య మేజర్ న్యూస్:**

ఈ నెల 16న జరిగే మందకృష్ణ మాదిగ సదస్సును జయప్రదం చేయాలని ఏన్కూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్ మాదిగ అన్నారు.

ఏన్కూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యంగల నరేష్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలన్నారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో పటిష్టంగా అమలు పరుచుకునేందుకు ప్రజా ఉద్యమనేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగలతో చేపట్టబోయే "లక్ష డప్పులు... వెయ్యి గొంతులు..." సభను జయప్రదం చేయడానికి జనవరి 16న ఏన్కూరు ఠాగూర్ పంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్.ఎస్.పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్.ఎస్.పి మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పూర్ణకంటి నాగరాజు మాదిగ, నాయకులు పిల్లలమర్రి రాంబాబు మాదిగ, మంగళపుడు రాజ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడును...

## -ఎస్కే.ఖాసీం,ఉపేందర్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



చదువులో నానాటికీ పెరుగుతున్న ఒత్తిడి తో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనౌతున్నారని మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా ఉపేందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసీం పేరొన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సాలెబంజర గ్రామంలో సోమవారం యువతీ,యువకులకు కబడ్డీ, కోకో పోటీలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడలను ట్రాస్ వేసి ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రీడలు యువతీ యువకుల్లో దేహ దారుఢ్యాన్ని పెంపొందించటంతోపాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్య వ్యాపారం కావటంతో నేడు క్రీడలకు ప్రాధాన్యత తగ్గిందన్నారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు ధనార్జనే దేయంగా పని చేస్తూ బట్టి చదువులకే ప్రాధాన్యతను ఇస్తున్నాయని క్రీడల గురించి బి ప్రవీణ్ఛిపట్టించుకోవడం లేదన్నారు.ప్రైవేటు పాఠశాల, కళాశాలలో కూడా క్రీడాస్థలం లేకపోవడం ఆశ్చర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బంటు లచ్చన్న. రాజు.రమేష్. సైదా.ప్రవీణ్. ఈశ్వర్. శివ. బాలరాజు. డి రాజేష్. బి. కుమార్ స్వామి. సాగర్. తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటలతో భోగి పండుగ సంబరాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలో చిన్న పెద్ద, యువతి యువకులు, బాల బాలికలు సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయారు.

సోమవారం వి య్యం బంజర్ గ్రామంలో భోగభాగ్యాలు విరజిల్లేల భోగి పండుగను భోగి మంటలతో ఉల్లాసంగా కేరింతలతో భోగి పండుగ సంబరాలను జరుపుకున్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ

**-జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జల్లరపు శ్రీనివాసరావు**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**



భారతీయ జనతా పార్టీ పలువురు నాయకులకు పదోన్నతులు కల్పిస్తూ నియామకాలు నియమించింది. తాజాగా లక్ష్మీదేవిపల్లి మండల భాజపా అధ్యక్షులుగా మాలోత్ గాంధీ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్లారపు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వీరిని రాష్ట్ర పార్టీ నియమించినట్లు వారు తెలిపారు. మండలంలోని లాలు తండా గ్రామ ప్రాంతానికి చెందిన గాంధీ నాయక్ మండల అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు గుర్తింపు ఉంటుందని రుజువైందని వారు తెలిపారు. 2019వ సంవత్సరంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి, మచ్చలేని పరిపాలనను చూసి ఆకర్షితులై పార్టీ లో చేరి నీతి, నిజాయితీగా కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేయటం జరిగింది. 2019 మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం 2024 లో మండల అధ్యక్షులు బాధ్యతలు తీసుకుని పార్టీని విజయపథంలో నడిపించటం జరిగింది. తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా పార్టీ సభ్యత్వాలను అత్యధికంగా చేసి జిల్లాలో చేపట్టి తన సమర్థతను నిరూపించుకోవటం జరిగింది. పార్టీ కోసం నిరంతరం నిస్వార్థంగా కష్టపడటాన్ని గుర్తించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వం మండల అధ్యక్షులు గా నియమించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ తనని భాజపా మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మాలోత్ గాంధీ నాయక్ మండల అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల పలువురు ఆయన అభినందనలు తెలిపారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై హరిత



**కల్లూరు జనవరి 13 (సూర్య న్యూస్)**

నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను కల్లూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ దిద్దుకూరి హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి వారిదిగా ఉండి సమస్యలు పరిష్కరించే విధంగా వార్తలు రాసి సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న సూర్య దినపత్రికను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ చారి, పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి క్షేత్రం వద్ద భోగి పండుగ వేడుకలు

**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండలపరిధిలో శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్రహ్మణ్య స్వామి , అయ్యప్ప స్వామి క్షేత్రం వద్ద భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ పాల్గొని మాట్లాడారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు జరుపుకునే పండుగ అని మొదటిరోజు భోగి మంటలు కార్యక్రమం కాలనీవాసులందరూ ఐకమత్యంతో జరుపుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ప్రత్యక్ష దైవమైన సూర్యభగవానుడు ధను రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే శుభ ఘడియలు మకర సంక్రాంతి అని తెలిపారు.ముఖ్యంగా రైతులు రైతు కూలీలు ఎంత ఉత్సాహంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండగ అని శ్రీనగర్ కాలనీవాసులందరూ ఇదే ఐకమత్యంతో రానున్న రోజుల్లో



అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదూరి రమేష్ , బండారి జగన్మోహన్, బాగా. నారాయణ, మోత్కూరి వీరయ్య, వీరా చారీ , ప్రవీణ్, పాల్గొన్నారు.

# అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**-ముఖ్య అతిథిగా హాజరైన "కోనేరు"**



**కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**

సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణం బస్టాండ్ సెంటర్ లో అన్నదాన సేవాసమితి, పట్టణ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు,పల్లపోతు వాసు,గూగుల్ కృష్ణ,రవి గౌడ్,ఎండి.అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా శంభు నాయక్




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

టేకులపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా శంభు నాయక్ ను ఎన్నుకున్నట్లు బిజెపి సెల్ టీచర్ జిల్లా కన్వీనర్ వి హతిరామ్ నాయక్, మండల మాజీ అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయకులు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మనోహర్ బాబు, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ కు శంభు నాయక్ ఎన్నిక పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి అధికారం వచ్చిన తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, జిపిఎన్ఎల్ ఎం మిత్ర ఆవాస్, యోజన జ్యోతి తదితర సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నల్గొండ వరంగల్ ఖమ్మం అభ్యర్థినీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడిగా శంభు నాయక్ ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంభు నాయక్ మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలను రాబోయే స్థానిక ఎలక్షన్లో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గొగ్గిల వెంకటేశ్వర్లు, ఓబిసి మూర్చ జమాల్, సురేష్, నరేష్, అప్పారావు, నవీన్, బాల, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 33 వ వార్డులో ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులను అందజేసిన కోనేరు సత్యనారాయణ దంపతులు**






**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)-**

సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో ముగ్గుల పోటీలను వార్డు కౌన్సిలర్ రావి మమతా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ దంపతు లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా బీరువా, ద్వితీయ బహుమతిగా కూలర్, తృతీయ బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్ లను కోనేరు మీదుగా విజేతలకు అందజేసారు.అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతిగా చీరలు అందజేసారు.ఈ ముగ్గుల పోటీలో వార్డు మహిళలు, పాల్గొన్నారు.

# తెలుగు లోగిళ్ళలో ఘనంగా భోగి పండుగ వేడుకలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**

చంద్రుగొండ మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగభాగ్యాలు ఇచ్చే భోగి పండుగను సోమవారం మండలంలో తెల్లవారుజామున నాలుగు గంటలకే ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మికంగా ఆహ్లాదకరంగా నిర్వహించుకున్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతం అని తేడా లేకుండా ఏ వీధి చూసినా భోగి మంటలతో కళకళలాడుతూ కనిపించాయి. అలాగే వివిధ దేవాలయాలు, నివాసాల సమీపాలు భోగిమంటలతో కళకళలాడుతూ కనిపించాయి. భోగి మంటల వద్ద చిన్నారులు పెద్దలు అనే తేడా లేకుండా అందరు కలిసికట్టుగా భోగి పండుగను నిర్వహించుకున్నారు.

# అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## -రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## -జనవరి 26 నుంచి నాలుగు నూతన కార్యక్రమాల అమలుకు శ్రీకారం

## -కూసుమంచిలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, -దుబ్బతండ లో నిర్మించిన గృహ సముదాయ భవనాలను ప్రారంభోత్సవం చేసిన మంత్రి పొంగులేటి






**ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్:**
అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం, ఖమ్మం ఎం.పి. రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి కూసుమంచిలో 5 లక్షలతో నిర్మించిన ఇంది రమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో 146.16 లక్షలతో నిర్మించిన గృహ సముదాయాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందం ర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పేదోడి చిరకాల స్వప్నం గత పదేళ్ల కాలంలో అలానే నిలిచి పోయిందని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పరిధిలో 25 లక్షల 60 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాడి చిరకాల ఆకాంక్షను నెరవేర్చె దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజ లకు ఇచ్చిన హామీ మేర ́కు మొదటి సంవత్స రంలోనే నాలుగు లక్షల 50 వేల ఇండ్లు నిర్మిం చాలని దృఢ సంక ల్పంతో ఉన్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో 3500 కు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం సంబంధించి ఆర్థిక సహాయం



గ్రీన్ చానెల్ ద్వారా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శంకుస్థాపన చేసిన నమూనా ఇంటిని పండుగ సందర్భంగా ఈ రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం 20 లక్షలకు తగ్గకుండా పేదల కోసం ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఎక్కడా దళారీలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతాండ లో రూ. 146.16 లక్షల వ్యయంతో నిర్మించిన 29 ఇండ్లను ప్రారం భోత్సవం చేశారు. ఇండ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపి రామస హాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 26 నుంచి 4 కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఇంటి నిర్మాణ పనులను 20 రోజుల వ్యవధిలో నమూనా ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేసిన ఈఈ పంచాయతీ రాజ్ కు అదనపు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కొరకు యాదవులు ఐక్యతతో పోరాడాలి

## - ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
యాదవుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మళ్లీ ఐక్యతతో మన హక్కులను సాధించుకోవడానికి పార్టీలకతీతంగా, వర్గాలు రాజకీయాలకతీతంగా పోరాట కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య పిలుపునిచ్చారు. రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించి యాదవుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించుకున్నారు. ఈ చర్చలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్వయం సహాయక సంఘాలుగా మార్చాలని చేసిన ప్రయత్నాన్ని అడ్డుకొని, సమస్యల పరిష్కారం కోసం 2002 ఫిబ్రవరి 4న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని, ఖమ్మం జిల్లా ను ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాలో ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగి వచ్చిందని, దాని ఫలితంగా 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అదే తరహాలో ఈనాటి ప్రభుత్వం చట్టసభలలో గాని, నామినేటెడ్ పదవుల్లో గాని ఎక్కడ యాదవులకు ప్రాధాన్యం ఇవ్వలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాదవుల పెద్ద ఎత్తున ఈనాటి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, కానీ ప్రభుత్వం అవసరానికి వాడుకుని విడిచిపెట్టినట్లుగా ఉందని పలువురు



వక్తలు విమర్శించారు. తెలంగాణలోని యాదవుల సమస్యల పరిష్కారం కోసం మళ్లీ ఖమ్మం జిల్లా నుండి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా త్వరలో కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, కార్యక్రమానికి మన జిల్లా మంత్రులు ముగ్గురిని కలిసి మన సమస్యల్ని చెప్పి కలెక్టర్, ఇతర అధికారులకు మెమోరాండములు ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , అల్లిక అంజయ్య, చంద్రకాని గట్టయ్య , మేకల నాగేశ్వరరావు, పొదిలి భూపతి, పొదిలి తిరుపతిరావు, కాసు మల్లేష్ జాల నరసింహారావు మంచుకొండ ఉపేందర్, పద్మ యాదవ్ బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న బండారి ప్రభాకర్, దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, తెల్లబోయిన వెంకటరమణ బొల్లు సైదులు, పుల్లారావు మేకల మల్లేష్, తొడేటి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా మంత్రి పొంగులేటి ని కలిసి శుభాకాంక్షలు

## -తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి,ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు రఘు రామిరెడ్డి ని కలిసిన నేల కొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి కుటుంబ సభ్యులు కూసుమంచి ఎమ్మె ల్యే క్యాంప్ ఆఫీసులో సం క్రాంతి భోగి సందర్భంగా మంత్రి పొంగులేటిని, ఎంపీ రఘురామిరెడ్డిని కలిసి పం డగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగూరి హనుమంతరావు.., మంత్రి పొంగిలేటి,ఎంపీ రఘురామిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి నేలకొండపల్లి మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇల్లు రావాలని కోరారు.మంత్రి పొంగులేటి ఎంపీ ని కలిసిన వారిలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్న పూసల సీతారాములు,వంగవీటి నాగేశ్వరరావు,కొర్లకుంట నాగేశ్వర రావు,ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు ల విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించిన కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**
బలమైన విప్లవ కార్మికో ద్యమ నిర్మాణం,విస్తరణకై జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఐఎఫ్టియు ల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను సోమవారం ఇల్లందు సి హెచ్ పి రైల్వే గేట్ దగ్గర కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో & మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వం రావు,తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. రాసుద్దిన్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రైవేటీకరణ,కార్పొ రేటికరణ విధానాలను ప్రతిఘటిం చాలని కార్మి కులకు పిలుపునిచ్చారు.జనవరి 18న కొత్తగూడెం క్లబ్లో నిర్వహించే




ఐఎఫ్టియు ల విలీన సభ,ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మోటర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మోరే వెంకటేశ్వర్లు,పి.రమేష్,విజయ్,చిరంజీవి, చారి, ఆకాష్,బాలు తదితరులు పాల్గొంటున్నారు.

# కోడిపందాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల నిఘా

**– రాష్ట్ర సరిహద్దు దాటుతున్న పందెం రాయుళ్లు**
**– తనిఖీలు చేపట్టి అదుపులోకి తీసుకున్న పోలీసులు.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ రాష్ట్రంలో కోడిపందాలపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. కోడిపందాలు నిర్వహించిన, సహకరించిన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ సునీల్ దత్ హెచ్చరికల నేపథ్యంలో వియ్యం బంజర ఎస్సై కె. వెంకటేష్ ఆధ్వర్యంలో ముత్తగూడెం సరిహద్దు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్ర ప్రాంతానికి వెళుతున్న పందెం రాయులను అదుపులోకి తీసుకున్నారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం రాష్ట్ర సరిహద్దు వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.



ఆంధ్ర రాష్ట్రంలోని తిరువూరు ప్రాంతంలో జోరుగా కోడి పందాలు నిర్వహిస్తుండడంతో తెలంగాణ ప్రాంతం నుండి భారీగా పందెం రాయుళ్లు తరలి వెళుతున్నా రన్న సమాచా రంతో తనిఖీలు నిర్వ హించి కోడిపుంజులతో సరిహద్దు దాటుతున్న పందెం రాయుళ్లను అదుపులోకి తీసు కున్నారు. తెలంగాణ ప్రాం తంలో కోడి పందాల నిషేధాన్ని కచ్చితంగా అమలుపరుస్తూ పెనుబల్లి మండలంలోని ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ నిఘా ఏర్పాటుతో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వియ్యం బంజర్ కే. వెంకటేష్ హెచ్చరికలు జారీ చేశారు.

# పండగ పూట తీవ్ర విషాదం...

## రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి, అన్నకు తీవ్ర గాయాలు







**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
పండగ పూట ఒక కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా అన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవారం మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము దుర్గాప్రసాద్, అజయ్ ఇద్దరు అన్నదమ్ములు. భోగి రోజు అనగా సోమవారం ఉదయం సుమారు 8:30 సమయములో మధిర నుంచి బైక్ పై బయ్యారం వైపు వెళ్తున్నారు. మడుపల్లి గ్రామ సమీపంలో వీరిని మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తమ్ముడైన దుర్గాప్రసాద్ అక్కడికక్కడే



ప్రాణాలు కోల్పోగా అన్న అజయ్ కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో అజయ్ ను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలు కోసం ఖమ్మం తరలించారు. పట్టణ ఎస్సై ఎన్. సంధ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి,

పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాదిగల సంక్షేమం కోసం పోరాడిన ఉద్యమ నేత మందా జగన్నాథం

**– డాక్టర్ మెంతన వసంతరావు.**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).**
దేశంలో మాదిగల సంక్షేమం కోసం పోరాడిన ఉద్యమ నేత మందా జగన్నాథమని డాక్టర్ మంతెన సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పక్షపాతిగా సమాజంలోని అన్ని వర్గాల సమస్యల సాధనలో ముందు వరుసలో మందా జగన్నాథం నిలిచిన మహానేత అని ఆయన తెలిపారు. ఆయన మరణం మాదిగల జాతికి పేద మధ్య తరగతి ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొలి నాటి నుండి నేటి వరకు నిర్వహించిన ఉద్యమ ఘట్టాలలో ఎమ్మార్పీఎస్ కు అండగా నిలిచి పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మందకృష్ణ మాదిగ కు కుడి బుజం లాగా పనిచేసి ఆయన ఇచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందున్నారన్నారు. రాష్ట్ర కేంద్ర స్థాయిలో అనేక పదవులు నిర్వహిస్తూ అటు ప్రభుత్వాలకు ఇటు తన జాతి సమస్య ల సాధన కోసం నిష్పక్షపాతి గాని నిలిచిన వ్యక్తి మంద జగన్నాథం నేడు మన మధ్య లేకపోవడం దురదృష్ట కరమని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆలోచన విధానాలకు అనుగుణంగా అనుక్షణం నడిచినటువంటి వ్యక్తిగా నిలిచారని డాక్టర్ మంతెన వసంతరావు కొనియాడారు. మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి కమిటీల తరఫున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 19న,జరిగే మున్సిపల్ రాష్ట్రమహాసభకు తరలిరండి- టి యు సి ఐ




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**
ఇల్లందు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ(అనుబంధ) సం ఘం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహా సభ మహబూబాబాద్ లో జరుగుతుందని,ఈ మహా సభను జయప్రదం చేయాలని కోరుతు సోమవారం మున్సిపల్ కార్యా లయం మస్టర్ వద్ద జరిగిన సమావేశంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పిఆర్ సి కమిటీ నివేదిక ప్రకారం మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 15,600 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన హామీని వెంటనే హామీలు అమలు చేయాల న్నారు. ఈ మహాసభలో మున్సిపల్ కార్మికుల జీతాల మీద చర్చించి భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు మున్సిపల్ కార్మికులు మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు. నాయిని కృష్ణ, విక్రమ్ వెంకన్న కుమార్, శ్రీధర్ భారతి భూలక్ష్మి ఉమా మంగమ్మా భాగ్యమ్మ కృష్ణవేణి రాజేశ్వరి అనిల్ రాములు నాగరాజు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్ధులకు బట్టలు పంపిణీ చేసిన గారపాటి దంపతులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**
స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ముందుండి, ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకునే ఫీడ్ దా నీడ్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్, జిల్లా మాజీ దిశా కమిటీ సభ్యులు, బీ ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు గారపాటి సూర్యనారాయణ అనురాధ దంప తులు సంక్రాంతి పండుగ సందర్భంగా పేద వృద్ధులకు సోమవారం బట్టలు పంపిణీ చేశారు. మందలపల్లి వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గారపాటి దంపతులు మాట్లాడుతూ పిల్లాపాపల కేరింతల నడుమ నిండు కుటుంబాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరారు. భోగభాగ్యాలతో సాంప్రదాయ పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# భోగి మంటలు... భోగి ముగ్గులు





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నంబూరు రామారావు ఇంటి వద్ద 12 .13 వార్డుల నందు నందు మహిళలు యువత పెద్దలు భోగి పండుగ పురస్కరించుకొని భోగి మంటలను వేశారు ప్రతి ఇంటి ముందు మహిళలు భోగి ముగ్గులు వేశారు ఈ భోగి పండుగ నాడు తెల్లవారుజామున మూడు గంటల నుంచి 5 గంటల మధ్యన ఇళ్ళ ముందు భోగి మంటలు వేశారు భోగి మంటల కోసం ముందు రోజు నుంచి అన్ని సిద్ధం చేశారు భోగి రోజు పొద్దున్నే స్థానమాచరించి కొత్త బట్టలు ధరించి ఎంతో నిష్టగా భోగి మంటలు వేశారు పిడకల మీద ఆవు నెయ్యి కర్పూరంతో వెలిగించారు భోగి మంటలు చుట్టూ చేరి ఆడి పాడారు భోగిమంటల నుంచి వచ్చే సెగతో చలిని కాల్చుకున్నారు భోగి మంటల వల్ల చలి దగ్గరమే కాకుండా ఆరోగ్యంగా ఎన్నో లాభాలు ఉన్నాయని అర్చకులు ప్రసాద్ శర్మ తెలిపారు భోగిమంటల విశిష్టతను తెలియజేశారు భోగిమంటలతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని భోగి మంటలు కేవలం చలి నుంచి కాపాడడం మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనం కూడా ఉన్నాయని తెలిపారు సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఆ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెములు పిడకలుగా చేస్తారని వాటిని భోగి మంటలు వేస్తారని వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుందని తెలిపారు సూక్ష్మ క్రిములు నశిస్తాయని ఈ పొగను పీల్చడం వలన శ్వాసకోశ సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు పిడకలతోపాటు రావి మామిడి ఔషధ చెట్లు ఆవు నెయ్యి ఆవు పిడకలు మంటలో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుందని ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు ఈ భోగి మంటల కార్యక్రమంలో లయన్ నంబు రామారావు శ్రీదేవి దంపతులు మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాదినేని దుర్గాప్రసాదరావు రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య రాయపూడి వెంకటేష్ చింతూజు నాగేశ్వరరావు లగడపాటి బోస్ రాయల కృష్ణారావు సాంబశివరావు మాడపాటి వెంకటి మట్ట శ్రీహర్ష మట్ట రాగ సృజన ఏడు నూతల బుచ్చి రామారావు మాదినేని లక్ష్మణరావు నాగమణి దంపతులు భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహోత్సవం







**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం భోగి పండుగ మరియు ధనుర్మాస వ్రత సమాప్తి శ్రీ గోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం పదిన్నర గంటలకు అమ్మవారిని పెళ్లి కుమార్తె అలంకరించి మహిళా భక్తులు తో పసుపు కొమ్ములు పట్టి పసుపు తయారు చేశారు బోగినాడు సోమవారం ఉదయం 8 గంటలకు ఎదుర్కోలు 10.30 నిమిషాలకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం పాంచరాత్ర ఆగమ విధానముగా అత్యంత వైభవంగా నిర్వహించారు మహిళా భక్తులు సాంప్రదాయ వస్త్రాలతో ఆలయానికి వచ్చి శ్రీ గోదా రంగనాథ్ కళ్యాణంలో తిలకించారు భోగి పండుగ నాడే ఈ గోదా రంగనాదుల కళ్యాణం జరపటం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ధనుర్మాస నెలరోజులు వ్రతంలో భాగంగా అమ్మ అనుగ్రహించిన తిరుప్పావై నీ అనుసంధించి ఆఖరున కళ్యాణంతో ముగించి శ్రీ గోదారంగణాధ్రి కృపకు పాత్రులు అయ్యారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన భట్టి విక్రమార్క



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ) :**
మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నయారా పెట్రోల్ బంక్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. మధిర మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పరుచూరి హరినాథ్ బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో నయారా నూతన పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. ఈ బంకును సంక్రాంతి పండుగ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు. మొదటి పంపును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. రెండవ పంపును తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. బంకు కార్యాలయాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా మధిర రూటులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ,కాంగ్రెస్ మధిర, బోనకల్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కుమార్, గాలి దుర్గారావు, కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు,మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, భుక్య బద్రు నాయక్, మారుపల్లి ప్రేమ్ కుమార్, ఎర్రం శెట్టి సుబ్బారావు, గూడ నరసయ్య శాస్త్రి, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ







**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని బంజర గ్రామంలో జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో యువతకు వకృత్వ, ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానందుని పటానికి పూలమాలలు అలంకరించి యువత కు మిఠాయిలు పంపిణీ చేశారు స్వామి వివేకానంద ని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవం గా పేర్కొనవటం గొప్ప విశేషమని సొసైటీ అధ్యక్షురాలు వి. అనుష పేర్కొన్నారు. యువతి, యువకులు సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు నేటి యువత చిన్న కారణాలకే పెద్ద నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నత శిఖరాల వైపు వెళ్లే అందుకు జ్ఞానాన్ని సమపాధించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్యనారాయణ కనకవెల్లి ,పుల్లారెడ్డి,బెజ్జం రమేష్, నాగరాజు,కృష్ణారెడ్డి, ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయతలగా కుందా సురేష్ బాబు వ్యవహరించారు.

# రంగ రంగ వైభోగంగా గోదా-రంగనాథ కళ్యాణం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో సోమవారం ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదా – శ్రీరంగనాథ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు . అర్చకుల వేద మంత్రాల నడుమ విశ్వక్సేన పూజ పుణ్యా వచనం జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ అక్షతారోపణ కార్యక్రమాలు శ్రీ వైష్ణవ సాంప్రదాయం ప్రకారం పాంచరాత్ర ఆగమానుసారం వైభవంగా నిర్వహించారు . భక్తుల పూలమాల మార్పిడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది . గోదా కళ్యాణ వైభవాన్ని ఆలయ అనువంశిక అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు భక్తులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , చక్రధరాచార్యులు ఆచార్య సందీప్ , భక్తమండలి చైర్మన్ జూలకంటి సతీష్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పల్లెలో బోగి సందడి







**కారేపల్లి : సూర్య మేజర్ న్యూస్:-**
పల్లెలో సంక్రాంతి బోగి పండుగను సోమవారం సందడి గా జరుపుకున్నారు. వీధుల్లో బోగి మంటలను వేసి వాటి చుట్టు తిరుగుతూ ఆట, పాటలతో చిన్నపెద్ద తేడా లేకుండా కేరింతలు కొట్టారు. తెల్లవారుజామునే నిద్రలేచి ఇంటి వాకిళ్లలో కలాపి చల్లి రంగవల్లికలతో తీర్చిద్దిదారు. ముగ్గుల మధ్యలో తీరొక్క పూవ్వులు, కాయలు, ఆకులు, రేగు పండ్లలతో కలిపి గొబ్బెమ్మలను ఉంచారు. ఇంటిల్లాది రేగుపండ్లతో తలస్నానాలు ఆచరించారు. ధనిక పేద తారతమ్యం లేకుండా పల్లెలోన్ని ప్రతి ఇంటిలో అరెసెలు, సకినాలు, జంతికలు వంటి తినుబండారులు సమిష్టిగా చేసుకోవటం అనవాయితీ. దూరపు ప్రాంతాల్లో ఉన్న పల్లె వాసులు ఒకదగ్గరుకు చేరటంతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది.

# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**
**-యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం**
**-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి**
**-మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు ఉత్తం, కోమటిరెడ్డి, పొంగులేటి తుమ్మల**







**ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్:**
ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు. భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని, ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు



**కరవు వచ్చిన ఖమ్మం పచ్చగా ఉండేందుకు**

కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖాల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు. రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు. జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలు వస్తాయని అన్నారు. మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్, భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. కరువు వచ్చినా కూడా ఖమ్మం జిల్లా పచ్చదనంగా ఉండేందుకు సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి కావాలని, తనను ఏ పార్టీ పిలిచినా కూడా ప్రాజెక్టు కోసం మాత్రమే మాట్లాడానని అన్నారు. భారీ మెజార్టీ లతో ప్రజలు తమను గెలిపించు కున్నందుకు ఖమ్మంలో సీతారామ పూర్తి కావాలని, భద్రాద్రి దేవాలయానికి రైల్వే రావాలని, కొత్తగూడెంలో విమానాశ్రయం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, జాతీయ రహదారి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించు కుంటామని అన్నారు. సాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయగానే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని, రాజీవ్ లిఫ్ట్ కెనాల్ మంజూరు చేసినందుకు సీఎం సంబంధిత మంత్రులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేయగలిగితే ఈ సంవత్సరం లక్షన్నర ఎకరాల ఆయకట్టు ఆగస్టు 15 లోగా సాగులోకి వస్తుందని, దీనికి అవస రమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం నాగార్జున సాగర్ రెండవ పంట నీళ్లు విడుదల కాకముందే ఉగాది నాటికి పూర్తి చేయించి ఉత్తమ్ కుమార్ రెడ్డి చే ప్రారంభించేలా చేస్తానని అన్నారు. 20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని, రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని, ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు.

**ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా**

కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్ఛిన్నం చేసినప్పటికీ, గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని, రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టులపై గత పాలకులకు పట్టులేదని, ఇందిరమ్మ రాజ్యంలో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, అందులో భాగంగా ఇక్కడి పొలాలకు సాగు నీటి సరఫరా కోసం మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లో సాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ.. తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు నీటి సరఫరా చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంచుకోండ ఎత్తిపోతల పథకం చేపట్టారని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఐక్యత విఘాత శక్తుల పట్ల అప్రమత్తం ఉండాలి

**-మాణిక్యారంలో ఐద్వా పోటీలు**

**కారేపల్లి :సూర్య (మేజర్ న్యూస్)**
ఐక్యతకు విఘాతం కల్గించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగ్గు రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగ్గు సత్యనాయణ, కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో అమరజీవి రేపాకుల లాలయ్య స్మారకార్థం ముగ్గులు, పాటలు, నృత్య పోటీలను నిర్వహించారు. లాలయ్య చిత్రపటానికి నాయకులు నివాళ్లు అర్పించి, ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెలో ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందన్నారు. కులమత తారతమ్య భేదాలు లేకుండా కలిసి కట్టుగా




సంబురాలు జరుపుకోవటం అభినందించదగిన విషయమని కొనియాడారు. ఇదే ఐక్యతను గ్రామస్తులు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు మేకల వీరయ్య, రేపాకుల వీరభద్రం, పోతర్ల నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ల విధానం రద్దు చేయాలి

## -కేంద్ర ప్రభుత్వం డాక్యుమెంట్ దగ్ధం

**కొత్తగూడెం టౌన్-సూర్య (మేజర్ న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం జిల్లా బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు, కెచ్చేల రంగారెడ్డిగారు,,ఇల్లందు మాజీ ఎం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, జిల్లా కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని అలాగే ఎం ఎస్ పి నీ చట్టబద్ధత కల్పించాలన్నారు. 2021 వ సంవత్సరంలో యావత్ భారతదేశం రైతాంగ అంతా ఏకధాటిగా ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల సుదీర్ఘ పోరాటం చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆ రైతంగ పోరాటానికి తలొగ్గి మూడువ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటన చేసిందన్నారు. తిరిగి మళ్ళీ మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డిదారిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధానం పేరిట తీసుకొస్తున్నదన్నారు. బాహటంగా నే సూచనలు అడుగుతుందన్నారు, అందుకనే ఈ విధానాన్ని నిరసిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా సోమవారం దాని ప్రతులను దగ్ధం చేయడం జరిగిందన్నారు. గత 46




రోజులుగా పంజాబ్ సరిహద్దుల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణ రక్షణ కోసం తక్షణమే కేంద్ర ప్రభుత్వం కిసాన్ సంస్థలతో చర్చ జరపాలని అన్నారు. ఎంఎస్పి చట్టబద్ధం చేయాలి, సమగ్ర ఖర్చుల మీద 50% అదనంగా కలిపి నిర్ణయించాలన్నారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి రైతాంగ సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రానున్న కాలంలో ఎస్కేఎం ఆధ్వర్యంలో ఇంకా ఉధృతంగా ఆందోళనలు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) రాష్ట్ర నాయకులు ముద్దా.భిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమరలపూడి రాము, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా,అధ్యక్ష, కార్యదర్శులు కల్లూరు కిషోర్, బుర్రా వెంకన్న, బాణోత్ ధర్నా,టియూసీఐ జిల్లా నాయకులు గోపాల్ రావు, రమేష్, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు జడ సీతారామయ్య, గౌని నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భోగి పండుగ సంబరాలు

## -ఆలయాల ప్రాంగణాల్లో,గ్రామ వీధుల్లో భోగి మంటలు

### చిన్నారులకు భోగి పండ్లతో దీవెనలు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం భోగి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మకర సంక్రాంతి ముందు రోజు భోగి పండుగను జరుపుకుంటారు. సోమవారం భోగి పండుగ సందర్భంగా పలు ఆలయాల ప్రాంగణాల్లో, గ్రామ వీధుల్లో భోగి మంటలు ఏర్పాటు చేశారు. భోగి సందర్భంగా మహిళలు తమ ఇళ్ళ ముందు ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఇళ్లలోని పెద్దలు చిన్నారులకు భోగి పండ్లు పోసి దీవెనలు అందించారు. కొత్త అల్లుళ్లు ఆడబిడ్డలు రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకొంది.మహిళలు రకరకాల పిండి వంటలు తయారీలో నిమగ్నమయ్యారు. పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసిన మకర సంక్రాంతి పండుగ సందడి కనిపించింది.

# నర్సాపురం గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

## - ప్రారంభించిన గోపాల్ రెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించే గ్రామస్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభమైయ్యాయి. క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు. నిర్వాహకులను క్రీడాకారులను, ఉత్సాహపరిచేందుకు గోపాల్ రెడ్డి క్రికెట్ ఆట ఆడారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ,క్రీడాస్ఫూర్తిని పెంపొందించెందుకు ఆటలు దోహదపడతాయన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ రెండు రోజులపాటు 13,14 తేదీల్లో జరిగే క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిని కాజా బ్రహ్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కాజా రమేష్ 10 వేలు,ద్వితీయ బహుమతి కట్రం మోహన్ రావు రూ 7500, తృతీయ బహుమతి లేళ్ల గోపాల్ రెడ్డి రూ 5 వేలు, షీల్డ్ ను అందచేయనున్నారు. ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ను నాగ రాములు జ్ఞాపకార్థం నాగ కోటేశ్వరావు అందివ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఐఎఫ్ టియు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

ఐఎఫ్ టియు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ,విప్లవ కార్మిక సంఘాల ఐక్యం సమరశీల పోరాటాలకు ఊతం కానుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐఎఫ్ టీయు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ తుమ్మల చేలక గోడౌన్ కార్మికులతో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం, ఆర్థికవాదం పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశం లోని ఐఎఫ్ టీయు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని అన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్




కోడులు గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని, మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయన్నారు. కొత్తగూడెంలో 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయు నాయకులు బోడ మంచ, శ్రీరాములు,మహేష్, బిచ్చు, రవి, బనీసి, మోతిలాల్, బాల, కిషన్,ప్రసాద్, శీను తదితరులు పాల్గొన్నారు.

# "ప్రి-వే-బిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలి

## - జీఎంకు మెమొరాండం అందజేసిన ఐఎన్టియుసి నేత రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**



సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో" ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది. కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి ట్రక్ లోడింగ్, వ్యాగన్ లోడింగ్, వీరు చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. కావున వీరికి "ప్రి-వే-బిన్ ఆపరేటర్" పోస్ట్ కి వీ.టి.సి, పంపించి శిక్షణ ఇప్పించాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ను కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఇది చాలా శ్రద్ధగా బాధ్యతగా చేయవలసిన పని విధానము కనుక వీరికి సిఓపి గా కాకుండా "ప్రి-వే-బిన్ ఆపరేటర్"గా పరిగణించి వీరికి ఇచ్చిన సిఓపి కి బదులుగా"ప్రి-వే-బిన్ ఆపరేటర్" డెసిగ్నేషన్ గా మార్చగలరని జిఎం తో మాట్లాడడం జరిగింది, జి.ఎం సానుకూలంగా స్పందించి ఎస్ ఓ టు జి ఎం వీటీసీ మేనేజర్ కు వారికి వి.టి.సి, ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లేళ్ల వెంకటరెడ్డి, మధు





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**

వైరా నియోజకవర్గ, జూలూరుపాడు మండల ప్రజలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధు సూదన్ రావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరిన క్రమంలో మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారని, కుటుంబ సభ్యుల సమేతంగా సంక్రాంతి పండుగ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

# గమ్యాన్ని చేరే వరకు విశ్రమించవద్దు

## - సింగరేణి సీఎండీ ఎన్ బలరాం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ విద్యార్థులు పెద్ద కలలు కనాలని, లక్ష్యం చేరే వరకు ఆగవద్దని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తిలో అపరిమిత సామర్థ్యం ఉంటుందని, ఆయన అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సింగరేణి విద్యాసంస్థలు అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సింగరేణి విద్యాసంస్థల్లో 7500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. స్వామి వివేకానంద సూక్తులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నిర్భయంగా ఉండండి అనేది స్వామి వివేకానంద ప్రధాన పిలుపుని, బలం జీవితం బలహీనత మరణం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే శక్తిని యువత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# మాజీ సొసైటీ ఛైర్మన్ సామ్యానాయక్ మృతి

## -కడవరకు సిద్ధాంతానికి కట్టుబడిన సామ్యానాయక్,-ఆయన పేరుతోనే సామ్యాతండా



కారేపల్లి : సూర్య న్యూస్

మాణిక్యారం సొసైటీ మాజీ చైర్మన్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వాంకుడోత్ సామ్యానాయక్(90) సోమవారం మృతి చెందారు. కొంతకాలంగా వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సామ్యానాయక్ పరిస్థితి విషమించి మృతి చెందారు. సామ్యానాయక్ మాణిక్యారం సొసైటీ చైర్మన్‌గా 1995, 2000వ సంవత్సరాలలో రెండుసార్లు, 2000సంవత్సరంలో డీసీఎంఎస్ డైరక్టర్‌గా సీపీఐ(ఎం) తరుపున ఎన్నికై నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచారు. చదువు లేక పోయినా సొసైటీ పాలనపైపట్టు సాధించి రైతులకు సొసైటీ ద్వారా వివిధ రకాల రుణాలు అందేలా చేశారు. సామ్యానాయక్ నీతి నిజాయితీతో గ్రామాన్ని అంతా ఏకతాటికి తీసుకవచ్చేవారు. దీంతో ఆయన నివసిస్తున్న గ్రామాన్ని ఆయన పేరునే సామ్యాతండాగా మారింది. ప్రభుత్వ రికార్డులలోనే సామ్యాతండా గా అయి త్వరలో గ్రామపంచాయతీగా మారనుంది. అమరజీవి ఏలూరి లక్ష్మినారాయణ స్ఫూర్తితో భాగ్యనగరతండా, ఉసిరికాయలపల్లి ప్రాంతంలో భూస్వావ ుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు, పోడు పోరాటాలకు నాయకత్వం వహించి పోరాట పటిమను చాటారు. సామ్యానాయక్ కు భార్య ఈరి, ఐదుగురు కుమారులు వాంకుడోత్ తులిశ్యా, వాంకుడోత్ సక్రు, వాంకుడోత్ పీక్లా, వాంకుడోత్ కృష్ణ, వాంకుడోత్ రాము, వాంకుడోత్ శంకర్, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. సామ్యానాయక్ తుది శ్వాస వరకు సీపీఐ(ఎం) సిద్ధాంతాన్ని కట్టుబడి కరుడుకట్టిన నేతగామిగిలారు. సామ్యానాయక్ మృతికి సొసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, బానోత్ హీరాలాల్, సీపీ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, దమ్మాలపాటి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గాంధీ, గుగులోత్ హర్షనాయక్ లు నివాళ్లు అర్పించారు. సామ్యానాయక్ వ్యక్తిత్వాన్ని నాయకులు కొనియాడారు.

# ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

## -ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం నగరంలో 48వ డివిజన్ ప్రాంతంలో టౌన్ వర్కింగ్ కమిటీ మెంబర్ అల్లె సాయి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మొదటి , ద్వితీయ , తృతీయ బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ , సేవాదళ్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , బాణాల లక్ష్మణ్ , 48వ డివిజన్ అధ్యక్షులు భోజట్ల సత్యనారాయణ , వైస్ కౌన్సిలర్ అంజయ్య , మాజీ చైర్ పర్సన్ కంకిపాటి శ్రీనివాసరావు , కిసాన్ నాయకులు మరియు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు .

# స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం











ఖమ్మం (సూర్య బ్యూరో):

స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి ముందు వచ్చే భోగి పండగ రోజున గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు నరికినాధుని రామాచార్యులు సిద్ధి అయ్యగారు నిర్వహించారు . దేవస్థాన అధ్యక్షులు బొల్లి కొమరయ్య , ప్రధాన కార్యదర్శి పురం తిరుపతయ్య , కోశాధికారి మల్సూర్ నాయక్ , పల్లెబోయిన చంద్రయ్య , దండా జ్యోతి రెడ్డి , అల్లిక అంజయ్య , మేకల వీరన్న , బెల్లి కొండలరావు , గుగులోతు మణికంఠ , అల్లిక వీరబాబు , పల్లపు సత్యం , అయితనబోయిన వెంకటేశ్వర్లు , అంకం రమేష్ , ఆకుల వెంకటేశ్వర్లు మరియు భక్తులు పాల్గొన్నారు .

# మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతికి - నామ సంతాపం




ఖమ్మం (సూర్య బ్యూరో):

మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతికి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మందా జగన్నాథం నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ప్రజలకు విశేష సేవలందించారని నామ పేర్కొన్నారు. 15వ లోకసభ లో నామ టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయాన మందా జగన్నాథం లోక్ సభ సభ్యుడిగా పని చేసిన విషయాన్ని ఆయనతో వున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు బడిన వ్యక్తి మందా జగన్నాథం అని తెలిపారు. జగన్నాథం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 19 న ఎస్సీ వర్గీకరణ పై మేధావుల సంఘీభావ సదస్సు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ జనవరి 13 :

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న సిపిఎం కార్యాలయంలోని మంచికంటి భవనంలో మేధావుల సంఘీభావ సదస్సు నిర్వహిస్తున్నట్లు జాషువా సాహిత్య వేదిక ,స్వర్ణ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల, తెలంగాణ పీపుల్స్ జేఏసీ , తెలంగాణ విద్యావంతుల వేదిక సంయుక్త వేదికల నేతలు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, స్వర్ణ భాస్కర్, మేకల సుగుణ రావు , దేవి రెడ్డి విజయ్, దురుసోజు రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మాదిగలకు అవసరమని దశాబ్దాలుగా వెనకబాటుకు గురవుతున్న మాదిగలు ఎస్సీ వర్గీకరణతో కొంత వెసులుబాటు జరిగే అవకాశం ఉందని, అందులో భాగంగా న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఉదయం 10 గంటలకు జరిగే మేధావుల సంఘీభావ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ టి పి టి యు డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించిన

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.





ఖమ్మం : సూర్య న్యూస్

టి పి టి యు 2025 నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్ లను రెవెన్యూ , సమాచార , గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా టి పి టి యు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ పలు ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యంగా పెన్షనర్లకు రావాల్సినటువంటి బెనిఫిట్స్ విడుదల చేయాలని , జీవో నెంబర్ 317 ద్వారా నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కారమయ్యే దిశగా చూస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిపిటియు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి రవికుమార్ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గడ్డం మాధవరెడ్డి , సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ నాయుడు , ఖమ్మం జిల్లా నాయకులు పుట్ట శ్రీను , ఇ.రామారావు , రమేష్ ,బాబు తదితరులు పాల్గొన్నారు .